# పెద్దపూర్ జాతరకి వచ్చే భక్తులకు భద్రతాపరమైన ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేయాలి...

### భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్



కోరుట్ల మార్చి 15 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్దపూర్ గ్రామంలో గల పుణ్యక్షేత్రం మల్లన స్వామి (పెద్దపూర్ జాతర) సందర్భంగా ఆలయానికి పెద్ద ఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉందని భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు ఈసందర్భంగా జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ జాతర ఏర్పాట్లను సమీక్షించి ట్రాఫిక్ నియంత్రణ భద్రతా చర్యలు పార్కింగ్ సౌకర్యాలు అత్యవసర సేవలు పోలీసు బందోబస్తు వంటి అంశాలను పరిశీలించారు భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అదనపు పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేయాలని ఆదేశించారు భద్రతా ఏర్పాట్లలో భాగంగా సీసీ కెమెరా పర్యవేక్షణ ప్రత్యేక పోలీస్ బృందాలు శాంతి భద్రతల పటిష్ట ఏర్పాట్లు చేయాలని సూచించారు భక్తుల భద్రత సౌకర్యం కోసం పోలీసులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారన్నారు ప్రతి ఒక్కరు పోలీసుల సూచనలు పాటించి శాంతి భద్రతలు కాపాడేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు గమనించినా తక్షణమే పోలీసులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు అనంతరం జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ శ్రీమల్లన్న స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈకార్యక్రమంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తో పాటు డివిజన్ పోలీస్ అధికారి రాములు సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ సబ్ ఇన్స్పెక్టర్ లు శ్రీకాంత్ శ్యామ్ రాజ్ నవీన్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష మెటీరియల్ పంపిణి...



మేట్ పల్లి మార్చి 15 (వుదయం ప్రతినిధి) మెట్పల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెట్పల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత ప్రాథమిక పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న సుమారు 55 మంది విద్యార్థులకు పెన్నులు పరీక్ష ప్యాడ్ లు పంపిణీ చేశారు అనంతరం లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఇల్లెందుల శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ సంవత్సరం గర్ల్స్ హైస్కూల్లో పరీక్ష ప్యాడ్లు పెన్నులు మూడు రోజుల క్రితం పంపిణీ చేయడం జరిగిందని శనివారం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పంపిణీ చేయడం జరిగిందన్నారు ప్రతి సంవత్సరం విద్యార్థులకు పెన్నులు పరీక్ష ప్యాడ్ లు లయన్స్ క్లబ్ ద్వారా పంపిణీ జరుగుతుందని ఇవే కాకుండా లయన్స్ క్లబ్ ఎండాకాలం వానకాలం చలికాలంలో చెద్దర్లు గొడుగుల పంపిణీ కార్యక్రమం కంటి శిబిరాలు గుండె సంబంధించిన చికిత్స శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అలాగే పేదల సేవల్లో లయన్స్ క్లబ్ ముందుంటుందన్నారు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఇల్లెందుల శ్రీనివాస్ సెక్రెటరీ గుండా రాకేష్ క్యాషియర్ నాంపల్లి వేణు గోపాల్ మహాజన శివకుమార్ కటకం రాకేష్ ఇల్లెందుల వెంకటేశ్వర్లు మర్రి భాస్కర్ వేల్మల శ్రీనివాసరావు చర్లపల్లి అరుణ్ దీప్ గౌడ్ ప్రధానోపాధ్యాయులు కె నారాయణ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ఫిర్యాదే పరిష్కారం....

### సీనియర్ సిటీజన్స్ ఆధ్వర్యంలో ప్రపంచ వినియోగదారుల దినోత్సవం...



జగిత్యాల మార్చి 15 (వుదయం ప్రతినిధి) వినియోగదారులు మోసాలకు గురైతే ఎలాంటి భయం లేకుండా కమిషన్ కు ఫిర్యాదు చేయాలని తెలంగాణ అల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ అన్నారు శనివారం సీనియర్ సిటీజన్స్ ప్రజా బాంధవి వినియోగదారుల సంఘాల ఆధ్వర్యంలో ప్రపంచ వినియోగదారుల దినోత్సవం నిర్వహించారు ఈసందర్భంగా ప్రజాబాంధవి వినియోగదారుల సంఘం ముద్రించిన వినియోగదారులకు పిలుపు అనే అవగాహన పుస్తకాలను హరి అశోక్ కుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించారు అనంతరం హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ వినియోగదారులకు అవగాహనే అస్త్రం అని పేర్కొన్నారు కమిషన్ కార్యాలయంలో వినియోగదారులు లిఖిత పూర్వకంగా సంబంధించిన రశీదులతో ఫిర్యాదు చేస్తే న్యాయం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో ప్రజాబాంధవి వినియోగదారుల సంఘం కార్యదర్శి దిండిగాల విఠల్ సీనియర్ సిటీజన్స్ జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం ఉపాధ్యక్షులు రిటైర్డ్ తహశీల్దార్ పి హన్మంత్ రెడ్డి కోశాధికారి వెల్మల ప్రకాష్ రావు ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసల ఆశోక్ రావు సీనియర్ సిటీజన్స్ వినియోగదారుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు

# ఎఫ్ సీ ఏ ఆధ్వర్యంలో హోలీ వేడుకలు...





మెట్ పల్లి మార్చ్ 15 (వుదయం విలేకరి) ఫ్రెండ్స్ కల్చర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హోలీ వేడుకలు నిర్వహించుకున్నారు హోలీ పర్వదినం సందర్భంగా పట్టణంలోని పలువురు ప్రముఖులను కలుస్తూ హోలీ శుభాకాంక్షలు తెలిపారు ఇట్టి హోలీ వేడుకల్లో హిందూ ముస్లింల మధ్య స్నేహభావాన్ని పెంచేందుకు ముస్లిం సోదరులతో కలిసి హోలీ ఆడారు ఒకరికొకరు రంగులు చల్లుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు ఈకార్యక్రమంలో మెట్పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా అధ్యక్షుల ఆగ సురేష్ ప్రధాన కార్యదర్శి బూరం సంజీవ్ ఉపాధ్యక్షులు మహ్మద్ అజీమ్ సంయుక్త కార్యదర్శి జంగం విజయ్ మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు మహ్మద్ ఖుతుబొద్దిన్ పాషా సాదుల్ల (గుల్లు) సినీ నటుడు గోదుర్ మురళీ గోదుర్ గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎడపెల్లి వెంకట స్వామి ఫ్రెండ్స్ కల్చర్ అసోసియేషన్ అధ్యక్షులు బిట్లుగు కార్తిక్ సభ్యులు కమటం భరత్ అల్లకట్టు సత్యనారయణ చిట్యాల అరుణ్ కోట రాజేందర్ సోగాల అంజి ఎనుగందుల ఉదయ్ లక్ష్మి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు

# ఇఫ్తార్ విందులో మాజీ కౌన్సిలర్ జిందం లక్ష్మీనారాయణ



కోరుట్ల మార్చి 15 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ 32వ వార్డు ఐకే చికెన్ సెంటర్ యజమాని ఇంతియాజ్ స్వగృహంలో పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు ఇట్టి ఇఫ్తార్ విందుకు స్థానిక మాజీ వార్డు కౌన్సిలర్ జిందం లక్ష్మీనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా జిందం లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కుల మతాలకతీతంగా రంజాన్ మాసం సందర్భంగా ఇంతియాజ్ స్వగృహంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో 32వ వార్డు కౌన్సిలర్ జిందం లక్ష్మీనారాయణ తో పాటు ముస్లిం మత పెద్దలు మౌలానా మజార్ కష్మీ కరీం మౌలానా ఆర్తి అజీమ్ రహీం అతి అక్రమ్ చాంద్ ముక్రం తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి సస్పెండ్ చేయడం అమానుషం...

### కాంగ్రెస్ పార్టీ చేసే కుళ్ళు రాజకీయాలకు నిదర్శనంగా కాంగ్రెస్ పార్టీకి తొత్తుగా స్పీకర్ వ్యవహారం...

### జగదీశ్వర్ రెడ్డి సస్పెన్షన్ వెంటనే వెనక్కి తీసుకోవాలి...

### భారత రాష్ట్ర సమితి పార్టీ కోరుట్ల మండల అధ్యక్షులు దారిశెట్టి రాజేష్

### జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు చీటీ వెంకట్రావు



కోరుట్ల మార్చి 15 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ కల్లూరు రోడ్డులో గల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం మండల పట్టణ భారత రాష్ట్ర సమితి పార్టీ ఆధ్వర్యంలో పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా భారత రాష్ట్ర సమితి పార్టీ మండల అధ్యక్షులు దారిశెట్టి రాజేష్ జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు చీటి వెంకట్రావు లు మాట్లాడుతూ ఇటీవల శాసనసభ ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి సస్పెండ్ చేయడానికి నిరసిస్తూ ఈ సమావేశం నిర్వహించడం జరిగింది ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ని సస్పెండ్ యావత్ తెలంగాణ ప్రజల పక్షాన గొంతు వినిపించే తరుణంలో కాంగ్రెస్ చెసే కుళ్ళు రాజకీయాలకు నిదర్శనంగా కాంగ్రెస్ పార్టీ తొత్తుగా స్పీకర్ వ్యవహరించడం సబబు కాదని తెలంగాణ వాదనను నాలుగు కోట్ల ప్రజల పక్షాన వినిపించే గొంతులను ఈ విదంగా సస్పెండ్ చేయటం విడ్డూరం ఉందని ఇటువంటి చరిత్ర కాంగ్రెసు కు చెల్లిందని ఇకనైనా ఇటువంటి తీరును మానుకోవాలని డిమాండ్ చేశారు సస్పెన్షన్ ను వెనుకకు తీసుకోవాలని లేని సందర్భంలో యావత్ తెలంగాణ ఉద్యమం మరింత తీవ్రం చేస్తామని తెలిపారు ఈకార్యక్రమంలో మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసి లు బిఆర్ఎస్ వివిధ హోదాల నాయకులు యువజన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా వృషభరాజముల పోటీలు

## ముగిసిన జాతీయ పోటీలు

### గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేసిన మట్టా



వేంసూరు,మార్చి,15, (వుదయం ప్రతినిధి) ఖమ్మం జిల్లా వేంసూరు మండల పరిధిలోని కందుకూరు గ్రామంలో కాకతీయుల కాలంలో స్వయంభువుగా వెలసిన మీసాల వెంకన్న స్వామి బ్రహ్మోత్సవాలు సందర్భంగా పశువుల పోటీల కమిటి ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా జరుగుతున్న జాతీయ వృషభ రాజముల బ%శీ%డ లాగుడు పోటీలు శనివారంతో ఘనంగా ముగిసాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి చాలా ఎద్దుల జతలు అట్టి పోటీలలో పాల్గొన్నాయి. గెలుపొందిన ఎద్దుల యజమానులకు రాష్ట్ర కాంగ్రెస్ నేత మట్టా దయానంద్ విజయ్ కుమార్ చేతులమీదుగా బహుమతులను,నగదును అందజేశారు. ముగ్గుల పోటీ, కోలాటం, సాంస్కృతిక కార్యక్రమాలు వారికి బహుమతులు అందజేశారు.
నిర్వాహకులు గొర్ల వెంకటప్పారెడ్డి,కొప్పుల వెంకటేశ్వరరెడ్డి,చిల్లపల్లి శ్రీనివాసరావు లు ఆధ్వర్యంలో అమరజీవి బుల్లిబాబు జ్ఞాపకార్థం నిర్వహించినట్లు తెలిపారు. పోటీలను వీక్షించడానికి చుట్టూ పక్కల పల్లెల నుండి ప్రజలు భారీగా తరలి వచ్చారు.

# విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీసేందుకే జిటిటి టెస్టులు...

### ప్రిన్సిపాల్ ప్రవీణ్






జిటిటి ఫలితాల్లో ప్రథమ శ్రేణిలో విజయం సాధించిన విద్యార్థులు

కోరుట్ల మార్చి 15 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలొ గల గౌతమ్ మోడల్ స్కూల్ లో నవంబర్ 23న 3వ తరగతి నుండి 10వ తరగతి వరకు నిర్వహించిన టాలెంట్ టెస్ట్ పోటీలో నిర్వహించాడు ఇట్టి పోటీలు విద్యార్థుల్లోని ప్రతిభను వెలికి తీయడానికి గౌతమ్ టాలెంట్ టెస్ట్ లెవెల్ వన్ నిర్వహించారు ఇలాంటి పరీక్షలు నిర్వహించడం వల్ల ముందు భవిష్యత్తులో సమకాలీన ప్రపంచంలో అన్ని పోటీ పరీక్షల్లో రాణించడానికి ఈ టాలెంట్ టెస్ట్ ఎంతగానో ఉపయోగపడుతుందని గౌతమ్ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ జైనాపురం ప్రవీణ్ కుమార్ తెలిపారు శనివారం కోరుట్ల పట్టణ గౌతమ్ మోడల్ స్కూల్ లో జరిగిన జాగృతిమని మోనిష్ మనీష్ దర్శిల్ యశస్విని రిషిత్ శ్రీమాన్ వశిష్ట నాగచరణ్ అనే విద్యార్థులకు నగదు బహుమతులు గౌతమ్ విద్యాసంస్థల అధినేత ఎం వెంకటనారాయణ చైర్మన్ డీన్ నర్సింహ రాజు ప్రిన్సిపల్ జైనపురం ప్రవీణ్ కుమార్ ప్రథమ ద్వితీయ స్థానం హవెన్య నందన్ శ్రీమాన్ హనీష్ రితన్య హిరణ్య నవ్యశ్రీ ఉరుమడ్ల అర్జున్ విక్రమణి తృతీయ స్థానం సాన్వి రెడ్డి శ్రీతాన్షి ప్రణవి సాన్విత సహస్ర శ్రీచైతన్య రిత్యశ్రీ కీర్తన ఇలా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు 20 వేల నగదు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# అమరజీవి ఆత్మార్పణానికి మరో కోణం

అమరజీవి'గా ప్రాచుర్యం పొందిన పొట్టి శ్రీరాములు ఆమరణ దీక్ష చేసి, ఆత్మార్పణం చేసుకున్న నేపథ్యం గురించి భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. ఆయన ఆమరణ నిరాహారదీక్ష ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు కోసమే అనే మిగుల ప్రచారంలో ఉన్నా, దాని వెనక మద్రాసు నగర అంశం ప్రధానమని కొందరి అభిప్రాయము. రాష్ట్ర ఏర్పాటు అనేది చాలా తీవ్రమైన రాజకీయ సమస్యగా మారిపోగా, అలాంటి రాజకీయ సమస్య కోసం శ్రీరాములు దీక్ష చేయటానికి ప్రధానంగా మద్రాసు నగర భవిష్యత్తే అని పలువ్యాసాలను బట్టి మరో కోణానికి బలం చేకూరు తున్నది. మహాత్మా గాంధీతో వ్యక్తిత్వానికి ప్రభావితులై, ఉద్యోగం వదిలి దాదాపు రెండు దశాబ్దాలు శ్రీరాములు సన్నిహితంగా మెదిలారు. జాతిపిత అహింస సిద్ధాంతాన్ని విశ్వసించి, పలుమార్లు ఆచరించి.. విజయం సాధించారు. అదే మార్గంలో దీక్ష చేయాలని నిర్ణయించారు. అస్పృశ్యతకు వ్యతిరేకంగా ఉద్యమిస్తున్న సందర్భంగా.. తనకు ఎదురవుతున్న సవాళ్లను తెలియజేస్తూ శ్రీరాములు రాసిన లేఖకు సమాధానంగా గాంధీజీ స్వదస్తూరితో ఇచ్చిన జవాబు... 'అన్ని విధాలుగా ప్రచారాన్ని కొనసాగించు. కానీ ఇప్పుడే దీక్ష వద్దు' అని గాంధీ పేర్కొన్నారు. వివిధ రాష్ట్రాల్లో సత్యాగ్రహ ఉద్యమాలు చేస్తూ జైలుకెళ్లిన శ్రీరాములు బీహారు వంటి రాష్ట్రాల్లో కూడా సేవలు చేశారు. అనంతరం నెల్లూరులో దళితులకు ఆలయ ప్రవేశం, అస్పృశ్యత నివారణ మొదలైన వాటికోసం ప్రచారం, నిరాహార దీక్షలు చేసి విజయం సాధించారు. ఆంధ్ర రాష్ట్రం కోసం చేసిన 58 రోజుల ఆమరణ దీక్షకు ముందు శ్రీరాములు ఐదు సార్లు నిరాహార దీక్షలు చేశారు. "మద్రాసును కేంద్ర పాలిత ప్రాంతం చేయాలి" అని 1952 సెప్టెంబర్ 15వ తేదీన శ్రీరాములు నెల్లూరు నుంచి భాగవతుల లక్ష్మీ నారాయణకు ఒక లేఖ రాశారు. అందులో.. "ఆంధ్ర రాష్ట్ర సమస్య అనేక మందికి, అనేక పార్టీలకు, అనేక అభిప్రాయాలకు, అనేక భావాలకు అనేక రకాలుగా పుట్టిల్లు అయ్యింది. ప్రతి ఒక్కరి స్వార్థమూ వేర్వేరుగా ఉంది. ప్రత్యక్ష ఆర్థిక లాభాలున్నాయి. కాబట్టి అందరూ పరమార్థ దృష్టితో ఆలోచిస్తే తప్ప ఏకాభిప్రాయానికి రాలేరు. అధికారంలో ఉన్న మహా నాయకుల దృష్టి మార్చాలంటే సామాన్యం కాదు. ఇందుకు ఒక్కటే మార్గం కనబడుతోంది. నిష్కామ దృష్టితో, ద్వేష రహితంగా, నిశ్చింతగా ప్రాణాలర్పించటమే. ఇక ఈ సమస్యను ఉపేక్షించటం పాపమని నిన్నే (1952 సెప్టెంబర్ 14) అనిపించింది''. తర్వాత 15 రోజులకు భీమవరంలో స్వామి సీతారాంను శ్రీరాములు కలిసి, లక్ష్మీనారాయణకు రాసిన లేఖను, దానితోపాటు పంపించిన 'ఆంధ్ర రాష్ట్రం' అనే వ్యాసాన్ని చూపించారు. వాటిని పరిశీలించిన స్వామి సీతారాం అక్టోబర్ 2వ తేదీన శ్రీరాములుకు తన స్పందన తెలియజేస్తూ లేఖ రాశారు. దీక్ష చేయాలన్న శ్రీరాములు నిర్ణయాన్ని అభినందిస్తూనే.. "ప్రస్తుతానికి మద్రాసు నగర భవిష్యత్తును గూర్చి పట్టుబట్టడం ఉచితం కాదు" అని సూచించారు. కానీ, ఆయన సూచనను శ్రీరాములు అంగీకరించ లేదు. "మద్రాసు నగర భవిష్యత్తు నిర్ణయించే బాధ్యతను పండిట్ నెహ్రూకు అప్పగించటానికి వీలులేదు. మద్రాసు నగర పౌరులే ఆ నగరం భవిష్యత్తుని నిర్ణయించాలి. నా దీక్ష వలన మద్రాసు నగరంలోని తమిళ ప్రముఖుల్లో కొందరిలోనైనా హృదయ పరివర్తన ఏర్పడి.. మద్రాసు నగరాన్ని కేంద్ర పాలిత రాష్ట్రంగా ఏర్పరచడానికి వారు అంగీకరించగలరని నేను నమ్ముతున్నాను. ప్రజాభీష్టాన్ని అమలు జరపడమే పండిట్ నెహ్రూ వంతు'' అని పేర్కొన్నారు. 1952 అక్టోబరు 19వ తేదీన తన దీక్ష ప్రారంభించడానికి ముందు పత్రికలకు శ్రీరాములు ఒక ప్రకటన విడుదల చేశారు. అందులో.. "మద్రాసు నగర భవిష్యత్తు విషయమై మద్రాసు పౌరుల్లో ఏకాభిప్రాయం సాధించడానికి తీవ్రమైన కృషి జరగాలి" అని పేర్కొన్నారు. దీక్షకు ఐదు రోజుల ముందు మద్రాసు పౌరులకు చేసిన విజ్ఞప్తిలో ఆయన ఇలా పేర్కొన్నారు.."ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు చేయాలని తగినంత ప్రచారం, ఆందోళన, లెక్కల సేకరణ మొదలైనవి ఇప్పటికే జరిగాయి. 1916లోనే ఆంధ్రోద్యమ ప్రచారం ముమ్మరం కావటంతో ప్రత్యేకాంధ్ర రాష్ట్ర స్థాపన సమస్య అందరి దృష్టినీ ఆకర్షించింది. దానివలన కలిగిన తక్షణ ఫలితం అనిబిసెంటు అధ్యక్షతన 1917 డిసెంబరులో కలకత్తాలో జరిగిన కాంగ్రెస్ మహాసభలో ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు సంఘాన్ని ఏర్పాటు చేయడం. 'ఆ రాష్ట్ర కాంగ్రెసు సంఘం మదరాసు నగరం మీద తక్కిన మదరాసు రాష్ట్ర కాంగ్రెసు సంఘంతో సమానంగా హక్కు కలిగి ఉంటుంది' అని ఒక తీర్మానం కూడా ఆ సందర్భంగా ఆమోదించబడింది."

## జిల్లా ప్రధాన న్యాయమూర్తిని మర్యాద పూర్వకంగా కలిసిన అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీనివాస్

ఏజిపి ని అభినందించిన జిల్లా జడ్జి నీలిమ



ధర్మపురి,మార్చి15(వుదయం విలేకరి): ఇటీవల ధర్మపురి జూనియర్ సివిల్ కోర్టు లో నూతనంగా అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియామకమైన ఇమ్మడి శ్రీనివాస్ శనివారం భాధ్యతలు స్వీకరించిన సంధర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి నీలిమ ను మర్యాదపూర్వకంగా కలిసి ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి చిత్ర పటాన్ని స్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు. అనంతరం శ్రీనివాస్ కు జిల్లా జడ్జి నీలిమ అభినందనలు తెలిపారు.

## విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ



రామకృష్ణాపూర్/మార్చి 15 (వుదయం ప్రతినిధి): రామకృష్ణాపూర్ జెడ్పీ బాలుర పాఠశాల విద్యార్థులకు సిరి ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు,జిఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ రాజా రమేష్ చేతుల మీదుగా పరీక్ష సమాగ్రి పంపిణి చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజా రమేష్, సిరి ఫౌండేషన్ అధ్యక్షులు సరిగమల తిరుపతి మాట్లాడుతూ.. పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు మంచి ప్రతిభ కనబర్చి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, అలాగే ప్రభుత్వ పాఠశాలలకు మంచి పేరు తీసుకురావాలని,విద్యార్థులు మంచి మార్కులు సాధించి భవిష్యత్తులో మంచి ఉద్యోగాలు సాధించి సమాజంలో తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలి అని అన్నారు.
ఈ కార్యక్రమంలో సిరి ఫౌండేషన్ ఉపాధ్యక్షులు కడగొండ సాయి కుమార్, సిరి ఫౌండేషన్ సభ్యులు సంధ్యవేణి సంతోష్ కుమార్,కనకం మోహన్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## పశు వైద్య కేంద్రంలో గర్భ నిర్ధారణ పరీక్ష చేస్తున్న

డాక్టర్ శ్రవణ్ కుమార్.



శంకరపట్నం మార్చి 15 వుదయం ప్రతినిధి శంకరపట్నం మండల కేంద్రంలోని కేశవపట్నం పశు వైద్య కేంద్రంలో శుక్రవారం పశువుకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. పశువుకు గర్భ నిర్ధారణ పరీక్ష చేశారు. గ్రామాల్లో వ్యవసాయం అభివృద్ధి కావాలనుకుంటే పశు సంపద తోడు ఉంటేనే కుటుంబాలు ఆర్థికంగా మేలు జరుగుతాయని. మండల పశు వైద్య అధికారి శ్రావణ్ కుమార్ అన్నారు. అలాగే పశువైద్య కేంద్రం కు పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించ స్థలంలో ఎండాకాలం సందర్భంగా రేకుల షెడ్డు ను నిర్మించేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళుతున్నట్లు ఆయన చెప్పారు.

## సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల సీబీఎస్ఈలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు




కరీంనగర్ 15 (వుదయం ప్రతినిధి):కరీంనగర్ సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల లో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నిర్వహించినటువంటి సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థులు వివిధ అంశాలపై చేసిన నృత్యాలు సభికులను ఆకట్టుకున్నాయి. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి కొత్తపల్లి మాజీ ఎం.పీ.పీ వాసాల రమేష్ గారు చైర్మన్ డా.పి.ఫాతిమా రెడ్డి గారు మరియు ప్రిన్సిపల్స్ నిరంజన్ మరియు భార్గవ్ జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలో రాణించాలని అన్నారు తదుపరి చైర్మన్ డా.పి.ఫాతిమా రెడ్డి తమ పాఠశాల విద్యార్థులను పోటీ ప్రపంచానికి అనుగుణంగా తయారు చేస్తున్నామని, విద్యార్థుల పురోభివృద్ధికి తల్లిదండ్రులు సహకరించాలని వాఖ్యానించారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

మార్చి 14 దమ్మపేట, (వుదయం ప్రతినిధి: రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన గండుగలపల్లి శివారులో శనివారం చోటుచేసుకుంది పోలీసులు తెలిపినవివరాల ప్రకారం ముత్యాలంపాడు గ్రామానికి చెందిన పొడియం సందీప్ ఊకే రాజు పొడియం బాబు బుగ్గపాడు నుండి వెళ్తున్న క్రమంలో గండుగలపల్లి శివారు లో బైక్ అదుపుతప్పి కింద పడిపోవడంతో పోడియం సందీప్ తలకు తీవ్ర గాయాల అవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు మిగతా క్షతగాత్రులను సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి మెరుగైన వైద్యం కోసం తరలించినట్లు తెలిపారు ఎస్సై సాయి కిషోర్ రెడ్డి, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## జిల్లా కాంగ్రెస్ అధికారి ప్రతినిధి భీమని వీరస్వామి మాదిగ ఘనంగా జన్మదిన వేడుకలు



ఊర్కొండ న్యూస్ 15 (వుదయం ప్రతినిధి ): ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా దండోరా ప్రస్థానంలో మొదటి తరం నాయకులుగా జిల్లాకు దండోరాలను పరిచయం చేసిన వ్యక్తులలో ముఖ్యులు అయినా లిభీమని వీరస్వామి మాదిగ జన్మదిన శుభాకాంక్షలులి. మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ గారి అడుగుజాడల్లో 30 ఏళ్ల నుండి సుదీర్ఘంగా పోరాటం చేస్తూ వారి అడుగుజాడల్లో అనునిత్యం ప్రయాణిస్తున్నటువంటి ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ...అణగారిన వర్గాలకు ఎక్కడ అన్యాయం జరిగినా పేద ప్రజల పక్షాన నిలబడే నిబద్ధత గల నాయకుడు ...తన జీవితాన్ని ప్రజా సంక్షేమానికి అంకితం చేసిన గొప్ప వ్యక్తిత్వం ఉన్న వ్యక్తి నిస్వార్థపరుడు వీరస్వామి మాదిగ గారు.. మీరు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను....

## గ్రూప్ 2లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన రాచకట్ల గమన్ కు అభినందనలు

తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట కార్యదర్శి టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర



వరంగల్ మార్చి15 (వుదయం ప్రతినిధి ): హనుమకొండలోని స్నేహనగర్ కు చెందిన రాచకట్ల గమన్ గంగపుత్ర ఇటీవలే విడుదలైన గ్రూప్ 2 రాత పరీక్ష ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట స్థాయిలో 51వ ర్యాంకు మరియు బి సి ఏ జోన్ 3లో మొదటి ర్యాంక్ సాధించాడు. ఈ సందర్భంగా తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట కార్యదర్శి వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర రాచకట్ల గమన్ గంగపుత్రను వారి స్వగృహములో కలిసి పుష్పగుచ్ఛము అందచేసి అభినందనలు తెలిపారు. అనంతరము తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట కార్యదర్శి టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర మాట్లాడుతూ రానున్న రోజులలో రాచకట్ల గమన్ గంగపుత్ర సివిల్స్ లక్ష్యముగా సాధన చేస్తూ ఐ ఏ స్ సాధిచించి గంగపుత్ర యువతకు స్ఫూర్తి ప్రదాతగా నిలవాలని అభిలాషించారు.

## జామా మస్జిద్ ను సందర్శించిన మంత్రి ,ఎంపీ, ఎమ్మెల్యేలు



నాగర్ కర్నూల్ మార్చి 15(వుదయం ప్రతినిధి): జిల్లా కేంద్రంలోని జామా మస్జిద్ ను ఎంపీ డాక్టర్ మల్లురవి, మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు డాక్టర్ కూచకుల్లా రాజేష్ రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి లతో కలిసి పరిశీలించారు. నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ అధ్యక్షుడు హబీబుర్రహ్మాన్ అభ్యర్థన మేరకు శనివారం సాయంత్రం జామా మసీదును సందర్శించి అక్కడ అవసరాలను గుర్తించారు. ఈ సందర్భంగా వారి దృష్టికి అసంపూర్తిగా ఉన్న నిర్మాణాలను పూర్తి చేయాలని హబీబ్ వారి దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం పాల్గొన్న ఇఫ్తార్ విందు కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు 50 లక్షల రూపాయలు కేటాయిస్తున్నట్లు ప్రకటన చేశారు. సందర్భంగా నాగర్ కర్నూల్ ముస్లిం మైనారిటీలు ఎంపీ మల్లురవి, మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే డాక్టర్ కూచకుల రాజేష్ రెడ్డి, స్టేట్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఉభేదుల కోత్వాల్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముషావిరత్ కమిటీ అధ్యక్షుడు హబీబ్ ఖాన్,మస్జిద్ కమిటీ బాధ్యులు ఖాదర్, జామా మస్జిద్ ఇమామ్ అబ్దుల్ హక్ లతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు ముస్లిం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికీ ఉచితముగా130 ఆరోగ్య పరీక్షలు.

సీ ఎస్ సీ హెల్త్ కేర్ డివిజన్ మేనేజర్ వద్ధి హరీష్.



పరకాల మార్చి 15 (వుదయం ప్రతినిధి: పరకాల పట్టణ మరియు పరిసర గ్రామాల ప్రజలకు తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంక్షేమ శాఖ (లేబర్ డిపార్మెంట్) వారి నేతృత్వంలో సి.ఎస్. సి హెల్త్ కేర్ అండ్ వెల్నెస్ సర్వీసెస్ పరకాల స్థానిక గౌట్. జూనియర్ కళాశాల, (పోలీసు స్టేషను ఎదురుగా ) నేడు ఆదివారం 16' మార్చి 2025 రోజున ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించనున్నట్లు సీ ఎస్ సీ హెల్త్ కేర్ డివిజన్ మేనేజర్ వద్ధి హరీష్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతు.. పరకాల పట్టణం పరిసర గ్రామాలలో లేబర్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికీ బీపీ,షుగర్,థైరాయిడ్,లివర్,కిడ్నీ, కాల్షియమ్, యూరిక్ యాసిడ్ (కీళ్లనొప్పులు), రక్త మూత్ర పరీక్షలు,అన్ని రకాల వైరస్ టెస్ట్ మొదలగు 130 రకాల వైద్య ఆరోగ్య పరీక్షలు ఉచితముగా నిర్వహించి డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ ఉ ండే హెల్త్ స్క్రీనింగ్ కార్డు అందచేయబడును తెలిపారు. ఈ కార్యక్రమం ఆదివారం ఉదయం 7 గంటల నుండి గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పరకాల పట్టణం లోని గౌట్ జూనియర్ కళాశాల ఆవరణంలో నిర్వచించడం జరుగుతోంది. కావున లేబర్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు మీ ఆధార్ కార్డు మరియు లేబర్ కార్డు తీసుకువచి. ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు అన్నారు. ఒక వేల మీకు లేబర్ కార్డు ఉండి సమయానికి అందుబాటులో లేకపోతే ఆధార్ కార్డు ద్వారా కూడా ఈ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవచ్చు అని తెలిపారు.

## కార్పొరేషన్లకు 6వేల కోట్లు

-ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు లబ్ధి
-ఐదు లక్షల మంది నిరుద్యోగ యువతకు లబ్ధి
-సామాజిక న్యాయమే కాంగ్రెస్ లక్ష్యం
-సామాజిక న్యాయం సౌభ్రాతృత్వమే కాంగ్రెస్ ధ్యేయం
రాష్ట్ర ఎంపీల ఫోరం చైర్మన్, నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లురవి



నాగర్ కర్నూల్ మార్చి 15(వుదయం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాల యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో 6 వేల కోట్ల రూపాయలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని రాష్ట ఎంపీల ఫోరం చైర్మన్ డాక్టర్ మల్లు రవి అన్నారు. శనివారం సాయంత్రం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని రూబీ గార్డెన్ ఫంక్షన్ హాల్లో ఎంపీ మల్లు రవి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మస్జిద్ల ఇమామ్,హాఫీజ్, మౌజన్ లను పూలమాలలు శాలువాలతో తో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మలురవి మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు సమన్యాయం కల్పించాలని లక్ష్యంతో 6000 కోట్ల రూపాయలను కేటాయించడం గాక మరో రెండు వేల కోట్లను కేటాయించి బ్యాంకుల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించడానికి నిధులు కేటాయించడం జరిగిందన్నారు. జూన్ రెండవ తేదిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా యువతకు నిధులు కేటాయించడం జరుగుతుందని ఆయన వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మతసామరస్యానికి పెద్దపీట వేస్తుందని అన్నారు. ఆర్థిక సామాజిక రాజకీయ న్యాయం కోసం కాంగ్రెస్ పార్టీ పాటుపడుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచిన ముస్లిం మైనారిటీల అభివృద్ధి సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉ ందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఏ ఎన్నిక వచ్చిన కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని మల్లు రవి పిలుపునిచ్చారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మరియు క్యాబినెట్ తో పాటు రాహుల్ గాంధీ కి రుణపడి ఉన్నామన్నారు. స్థానికంగా ఏ సమస్యలు వచ్చినా ఎమ్మెల్యేలను సంప్రదించి సమస్యల పరిష్కారానికి అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. ఇఫ్తార్ పార్టీకి విచ్చేసిన ముస్లిం సోదరులకు ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. జామా మస్జిద్ కు 50 లక్షలు: జూపల్లి కృష్ణారావు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని పురాతన జామా మస్జిద్ అభివృద్ధి కోసం సాంస్కృతిక శాఖ ద్వారా 50 లక్షల రూపాయల నిధులు కేటాయిస్తున్నట్లు మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రకటించారు. నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ అధ్యక్షుడు హబీబుర్ రెహమాన్ మజీద్ కు నిధులు కేటాయించాలని కోరగా అందుకు స్పందించి ఈ నిధులు మంజూరు చేస్తున్నట్లు జూపల్లి కృష్ణారావు ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రం అంటే గంగా జమున తహసీబ్ అన్నారు. సాంస్కృతి సాంప్రదాయాలకు నిలయమైన తెలంగాణ చరిత్రను కాపాడుకుందామని పిలుపునిచ్చారు. ప్రేమ సౌభ్రాతుత్వంతో కలిసిమెలిసి హిందూ ముస్లిం సిక్కు ఇసాయి ఉంటేనే సంపూర్ణ భారతమవుతుందన్నారు. సమాజంలోని ప్రజల మధ్య ఐక్యత కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పాటుపడుతుందన్నారు. యువత సక్రమ మార్గంలో పయనించాలని జూపల్లి కృష్ణారావు కోరారు. ముస్లింల తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు తమ పిల్లలను మంచిగా చదివించడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. విద్యా ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుందని అందుకు ప్రతి కుటుంబం కృషి చేయాలని జూపల్లి కృష్ణారావు కోరారు. నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచకుల్లా రాజేష్ రెడ్డి మాట్లాడుతూ నాగర్ కర్నూల్ నియోజకవర్గం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నామన్నారు. ముస్లింల సంక్షేమం అభివృద్ధి కోసం పాటుపడతామని ఆయన అన్నారు. నాగర్ కర్నూల్ పట్టణంలో ముస్లింల కోసం షాదిఖాన కోసం నిదులు మంజూరి చేస్తున్నామని ప్రకటించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫంక్షన్ హాల్ కోసం నిధులు మంజూరు చేయడానికి కృత నిశ్చయంతో ఉన్నారని అన్నారు. ఇఫ్తార్ విందుకు వచ్చిన ముస్లిం సోదరులకు ఆయన శుభాకాంక్షలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, స్టేట్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఉబేదుల్ల కోత్వాల్, గద్వాల మాజీ జడ్పీ చైర్పర్సన్ సరిత, నాగర్ కర్నూల్ జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు హబీబ్ ఉర్ రహ్మాన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ ఇర్ఫాన్, ముస్లిం మైనారిటీ మత పెద్దలు సాదిక్ పాషా, మొహమ్మద్ ఇబ్రహీం, యాకుబ్ బావాజీర్, షేక్ ఫరీద్ అహ్మద్, హబీబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీవీ జర్నలిస్ట్ పితృవియోగం

-పరమర్శించిన ఐజేయు రాష్ట్ర నాయకులు గుండ్రాతి మధు గౌడ్



నాగర్ కర్నూల్ మార్చి 15(వుదయం ప్రతినిధి): నాగర్ కర్నూలు జిల్లా కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఎన్ టివి ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధిగా పనిచేస్తున్న వినోద్ తండ్రి బలరాంరాజు అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం పట్ల శనివారం ఆయన స్వగ్రామం పానగల్ మండలం రేముద్దుల గ్రామంలో మృతి చెందిన జర్నలిస్టు తండ్రి బలరాం రాజు భౌతికకాయానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు, ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఐజేయు కార్యదర్శి గుండ్రాతి మధు గౌడ్, మాట్లాడుతూ తండ్రి చనిపోయిన జర్నలిస్టు వినోద్ కుటుంబానికి యూనియన్ పరంగా అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు, మృతి చెందిన బలరాం రాజు భౌతికకాయానికి ఎన్ టివి ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి టి యు డబ్ల్యూ జేతెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర కన్వీనర్ ఐజేయు యూనియన్ అహ్మద్ పాషా, వనపర్తి జిల్లా జర్నలిస్టులు ఆంజనేయులు, రవికాంత్ , ప్రజా ప్రతిభ దినపత్రిక ప్రతినిధి రవిశంకర్ గౌడ్ ,నాగర్ కర్నూల్ జిల్లా జర్నలిస్టులు రామిరెడ్డి, విశాల తెలంగాణ దినపత్రిక ఎడిటర్ కొండ కింది మాధవరెడ్డి, ఎన్టీవీ జర్నలిస్టు వెంకటేష్ తదితరులు పరామర్శించి నివాళులు అర్పించారు

## కొమ్మాల జాతరలో ప్రభబండ్లను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే చల్లా..



పరకాల మార్చి 15 (వుదయం ప్రతినిధి): వరంగల్ జిల్లా గీసుకొండ మండలం కొమ్మాల గుట్టపైన కొలువైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతర సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రభబండ్లను మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు.

